సమస్యలుంటే సాక్షికి చెప్పండి
మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి
9705347494
నంబర్‌ను సంప్రదించండి

క్లుప్తంగా

నేడు మద్దిలో 'జగనన్నే మా భవిష్యత్'

పద్మనాభం: మండలంలోని మద్దిలో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం జరుగుతుందని ఎంపీపీ కంటుబోతు రాంబాబు తెలిపారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరు కానున్నారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులందరూ హాజరు కావాలని కోరారు.

జాబ్ కార్డు ఉంటే తప్పకుండా 'ఉపాధి'


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయ్ కుమార్

పద్మనాభం: జాబ్‌కార్డు ఉన్న వారందరికీ తప్పకుండా ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో విజయ్‌కుమార్ సూచించారు. తన చాంబర్‌లో ఉపాధి హామీ పథకం సిబ్బందితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కూలీకి వంద రోజుల పని కల్పించాలన్నారు. వేసవి కాలం కావడంతో ఉదయం 6 గంటల నుంచే పని ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వరలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభ్యున్నతికి 'ఆసరా'


చిప్పాడలో సీఎం జగన్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


రెండోవార్డు మహిళలకు సంతపేటలో చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: కరోనా కారణంగా రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాలు చుట్టుముట్టినా, అన్నింటినీ అధిగమించి మహిళా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. వారి ఆర్థికాభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్ ఆసరా మూడో విడత పంపిణీ కార్యక్రమాన్ని ఆయన గురువారం భీమిలి మండలం చిప్పాడలో 16 గ్రామ పంచాయతీలకు చెందిన మహిళలకు, జీవీఎంసీ భీమిలి జోన్ రెండోవార్డు సంతపేటలో మహిళలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఫొటో, ఫ్లెక్సీలకు మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఈ రెండు చోట్లా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో చంద్రబాబుకు అధికారం కట్టబెడితే రుణమాఫీ, సున్నావడ్డీ పేరుతో మోసం చేశారన్నారు. చివరగా ఎన్నికల సమయంలో పసుపు కుంకుమల పేరుతో కొందరికి రూ.10వేలు ఇస్తే, కుంకుమ తీసుకున్న మహిళలు చంద్రబాబుకు పసుపు రాసి ఇంటికి పంపించారన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో సీఎం జగన్ మహిళల ఖాతాలకు రూ.19వేల కోట్లు జమ చేశారని చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్క పేదవారికి కూడా ఇల్లు ఇవ్వలేదన్నారు. ఈ నాలుగేళ్లలో మండలంలో 660 కోట్ల రూపాయలను అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం ఖర్చు చేస్తే, జీవీఎంసీ భీమిలి జోన్‌లో రూ.వందల కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. చంద్రబాబు, పవన్ లాంటి వారు సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేయలేరన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థల మీదు వారికి ఎలాంటి గౌరవం లేదన్నారు. ఇలాంటి వారు లక్ష మంది వచ్చినా 2024 ఎన్నికలలో మహిళలంతా జగన్ వెంట ఉండి ఆశీర్వదించాలని కోరారు.

7 నుంచి 'జగనన్నకు చెబుదాం'

జగనన్నే మన భవిష్యత్తుగా భావించి ఈ నెల 7 నుంచి 20 వరకు చేపడుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 82960 82960కు ఫోన్ చేసి వైఎస్సార్‌సీపీ పక్షాన నిలవాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఫ్యాన్ గాలి తప్ప ఇంకేదీ ప్రజలకు తెలియదన్నారు. నవశకం ద్వారా 26 రకాల సంక్షేమ పథకాలు మళ్లీ మళ్లీ అమలు కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

చిప్పాడలో జరిగిన కార్యక్రమంలో భీమిలి తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, సర్పంచ్ వెంపాడ రమావతి, మండల కన్వీనర్ సరగడ రఘునాథరెడ్డి, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, జీరు వెంకటరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. సంతపేటలో జరిగిన కార్యక్రమంలో జెడ్సీ బి.రాము, 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా సరళారాణి, అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, నాయకులు జీరు సుజాత, చిప్పాడ వెంకటేష్, బింగి హరికిరణ్, డబ్బీరు ప్రశాంతి, చిల్ల ప్రమీల, చిల్ల సూర్యనారాయణరెడ్డి, సరగడ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తీర్చిదిద్దిన సంక్షేమ పథకాల రంగవల్లి

'సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం'


లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కొమ్మాది: సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు పెద రుషికొండ స్వర్ణభారతి నగర్‌లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. నవరత్న పథకాలతో ప్రతి ఇంట్లోనూ సంక్షేమ కాంతులు విరజల్లుతున్నాయన్నారు. విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తూ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని చెప్పారు. మరో 25 ఏళ్లు రాష్ట్రంలో జగన్ పాలనే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ లొడగల అప్పారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుడ్ల పోలిరెడ్డి, ఉప్పులూరి గోపి, చెన్నాదాసు, మాదు చంటి, చెన్నా ఎల్లయ్య, రామ్మోహన్, చిల్లా శ్రీనివాసరెడ్డి, అప్పలరాజు, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ డాక్టర్'ను సద్వినియోగం చేసుకోవాలి


కొవ్వాడలో ఫ్యామిలీ డాక్టర్ బృందం

పద్మనాభం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కొవ్వాడ సర్పంచ్ పి.రత్నం కోరారు. మండలంలోని కొవ్వాడలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి వద్దే రోగులను పరీక్షించి మందులు అందజేస్తారన్నారు. రేవిడి పీహెచ్‌సీ వైద్యాధికారి కె.స్వప్న మాట్లాడుతూ ప్రతి పేదవానికి స్థానికంగా వైద్యం అందించాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయశాస్త్రంలో పరిశోధనపై వర్క్‌షాప్


మార్గరేట్ ఫిలిప్స్‌ను సత్కరిస్తున్న గీతం ప్రతినిధులు

కొమ్మాది: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో న్యాయ శాస్త్ర పరిశోధనలపై గురువారం ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఢిల్లీలోని జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం పరిశోధకురాలు ప్రొఫెసర్ మార్గరేట్ ఫిలిప్స్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ప్రపంచం అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తున్నా వివిధ దేశాల్లో ఇప్పటికీ తమకు జరిగిన అన్యాయాలను న్యాయ స్థానాల దృష్టికి తీసుకెళ్లాలన్న అవగాహన ప్రజల్లో లేకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.అనితారావు, ప్రొఫెసర్ బి.నళిని, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న నిర్వాహకులు

మధురవాడ: కొమ్మాది కూడలిలోని వికలాంగుల కాలనీలో షిరిడీ సాయిబాబా ధ్యాన మందిరం వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు, విశేష ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం ఆలయం ప్రాంగణంలో 3వేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. మధురవాడ, కొమ్మాది, వైఎస్సార్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, శివ శక్తి నగర్ పరిసర ప్రాంతాల భక్తులు హాజరై తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం మధురవాడ వీధుల్లో కోలాటం, మేళతాళాలతో స్వామి వారి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త పెంకి వెంకట రమణమూర్తి, రాజేశ్వరి దంపతులు, కార్పొరేటర్ మొల్లి హేమలత, పిళ్లా వెంకటరావు, విజయ్‌కుమార్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

10న విద్యుత్ వినియోగదారుల సదస్సు

మధురవాడ: విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న మధురవాడలోని ఏపీఈపీడీసీఎల్ జోన్-3 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో సదస్సు నిర్వహించనున్నట్టు ఈఈ పి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు జరుగుతుందని పేర్కొన్నారు. సీజీఆర్ఎఫ్ఎఫ్ చైర్‌పర్సన్, కమిటీ సభ్యులు హాజరయ్యే ఈ సదస్సులో జోన్-3 పరిధిలోని మధురవాడ, గోపాలపట్నం, పెందుర్తి, ఆనందపురం, భీమిలి సబ్ డివిజన్ల పరిధిలోని వినియోగదారులు పాల్గొని తమ సమస్యలు విన్నవించుకోవచ్చునని తెలిపారు.

'జ్యూట్ యాజమాన్యం నుంచి పన్ను వసూలులో ఉదాసీనత'

తగరపువలస: చిట్టివలస జ్యూట్‌మిల్లు యాజమాన్యం జీవీఎంసీకి సూ.22 కోట్ల ఆస్తి పన్ను బకాయి ఉన్నా, వసూలు చేయడానికి అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని టీడీపీ విశాఖ పార్లమెంట్ కార్యదర్శి పిట్ట సురేష్ ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ భీమిలి జోన్‌లో పన్ను బకాయిలదారుల జాబితాలో మిల్లు యాజమాన్యం మొదటి స్థానంలో ఉందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు, వ్యాపార సంస్థల నుంచి ముక్కుపిండి పన్నులు వసూలు చేసే జీవీఎంసీ అధికారులు.. మిల్లు వైపు దృష్టి సారించకపోవడం దురదృష్టకరమన్నారు. పన్ను బకాయిలు ఉండగా మిల్లు ఆస్తులు విక్రయించుకోవడానికి ఎలా ఎన్‌వోసీలు ఇస్తున్నారని ప్రశ్నించారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

తగరపువలస: ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని బంగ్లామెట్ట జీవీఎంసీ ఒకటో వార్డు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.అప్పలరాజు అన్నారు. ఈ నెల 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంచి ఆహారం వల్ల కలిగే ప్రయోజనాలు, కలుషిత ఆహారం వల్ల వచ్చే అనారోగ్యాల గురించి విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పాలు, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, చేపలు, గుడ్లు ఆహారంగా తీసుకోవాలన్నారు. మంచి ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, పిన్నింటి నాగమణి, బుగత మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

'జట్లమ్మ పండగపై ఏకపక్ష నిర్ణయం తగదు'

పద్మనాభం: మండలంలోని పాండ్రంగి జట్లమ్మ పండగపై ఆలయ కమిటీ ఏకపక్ష నిర్ణయం తీసుకుందని, ఇది సరి కాదని పాండ్రంగి పీఏసీఎస్ అధ్యక్షుడు అముజూరి అప్పారావు, మాజీ సర్పంచ్ పల్లి మహేష్ ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఏడు లేదా తొమ్మిదేళ్లకు ఒకసారి పండగ చేయడం సంప్రదాయమన్నారు. అలాకాకుండా ఐదేళ్లకే పండగ నిర్వహించడానికి ఆలయ కమిటీ నిర్ణయించడం సమంజసం కాదని వారు స్పష్టం చేశారు. సమయం లేకపోవడం, ఊరిలో 75 శాతం మంది పండగ చేయడానికి ఒప్పుకోకపోవడంతో పాటు అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు. ప్రజల అభీష్టం మేరకు పండగ చేయొద్దని కోరారు.

పోలమాంబ ఆలయ ఆదాయం రూ. 8.46 లక్షలు


హుండీ ఆదాయం లెక్కిస్తున్న ఉద్యోగులు

ఏయూక్యాంపస్: పోలమాంబ ఆలయ వార్షిక జాతర అనంతరం హుండీల లెక్కింపు గురువారం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో లెక్కింపు చేపట్టగా.. 17 రోజులకు రూ. 8,46,145 ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి పసన్న లక్ష్మి, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పి.శంకర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు. హుండీల లెక్కింపులో ఆలయ సిబ్బంది, పోలీసు శాఖ, యూబీఐ సిబ్బంది పాల్గొన్నారని ఆలయ ఈవో డి.వి.ఎస్.సురేష్‌బాబా తెలిపారు.

సామాజిక సేవలకు దివీస్ చేయూత


ఎమ్మెల్యే ముత్తంశెట్టికి రూ.5.10 లక్షల చెక్కు అందిస్తున్న దివీస్ జీఎం ఎం.ఎస్.ఎన్.రావు

తగరపువలస: సామాజిక సేవా కార్యక్రమాలకు భీమిలి మండలం చిప్పాడ దివీస్ లేబొరేటరీ యాజమాన్యం చేయూతనిచ్చింది. ఈ మేరకు పలు సేవలకు సంబంధించి గురువారం రూ.34,88,500 విలువైన చెక్కులను సంస్థ జనరల్ మేనేజర్ ఎం.ఎ స్.ఎన్.రావు భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు అందజేశారు. ఐదు పంచాయతీలలో 8, 9, 10 తరగతులు చదువుతున్న 190 మంది విద్యార్థినులకు రూ.12,78,500 నిధులతో సైకిళ్లు కొనుగోలు చేసి అందించారు. భీమిలి మండలంలోని 14 గ్రామ సచివాలయాలకు రూ.14.75 లక్షలతో మినీ వాటర్ ప్లాంట్లు అందజేశారు. మెరుగైన పారిశుధ్యం కోసం రూ.5.10 లక్షల విలువైన బ్లీచింగ్, లైమ్ ఫైడర్ కొనుగోలుకు చెక్కు ఇచ్చారు. ఆనందపురం మండలంలోని స్కేటింగ్ క్రీడాకారుడిని ప్రోత్సహిస్తూ రూ.2.25 లక్షల చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఎంపీడీవో ఎం.వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, దివీస్ కన్సల్టెంట్ వరహాలురెడ్డి, సీఎస్సార్ అధికారులు నాగరాజు, నరసింహారావు పాల్గొన్నారు.

దివీస్‌లో ఉద్యోగాల కోసం ఆందోళన

కొందరు యువకులు సభ వద్దకు చేరుకుని స్థానికులకు దివీస్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఆందోళన చేశారు. దీంతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కలగజేసుకుని యువకులకు సర్ది చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో కంటే ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తున్నారని, వాటిని సామరస్యంగా సాధించుకోవాలని సూచించారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం


మధురవాడలో బీజేపీ పతాకావిష్కరణ చేస్తున్న భీమిలి ఇన్‌చార్జి రామానాయుడు

మధురవాడ: బీజేపీ ఆవిర్భావ వేడుకలు మధురవాడలోని వివిధ ప్రాంతాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి కంటుభుక్త రామానాయుడు, మధురవాడ మండల అధ్యక్షుడు బండారు అనీల్ కుమార్ వాంబే కాలనీ, మిథిలాపురి వుడా కాలనీ తదితర ప్రాంతాల్లో జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతిన చిన్ని, వార్డు కన్వీనర్‌లు నాగరాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని వెల్లంకిలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మీసాల రామునాయుడు, పార్టీ నాయకులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్, ఉప్పాడ అప్పారావు, యేలూరి ధర్మావతి, బోర శ్రీను పాల్గొన్నారు.

పద్మనాభం: పద్మనాభం గ్రామంలోని బీజేపీ మండల కార్యాలయంలో పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కన్వీనర్ రూపాకుల రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఉప్పాడ అప్పారావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు, పి.కృష్ణారావు, ఎం.అప్పలరమణ, హెచ్.మహేష్ పాల్గొన్నారు.

భీమునిపట్నం: స్థానిక బీజేపీ కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షురాలు కంటుభుక్త సునీత, జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, నాయకులు బూర అశోక్‌కుమార్, పోలుబోతు విజయ, నల్లి సత్యం, అవనాపు రమణమ్మ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలో జరుగుతున్న సెమిస్టర్ పరీక్ష కేంద్రాలను రెక్టార్ ఆచార్య కె.సమత గురువారం పరిశీలించారు. భౌతిక శాస్త్ర విభాగంలో జరుగుతున్న సెమిస్టర్ పరీక్షలను తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో పటిష్టంగా పరీక్షలు నిర్వహించడంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రాలలో వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

JOHN JAYA RAO (JJR)
COLLEGE OF EDUCATION
GIDIJALA, ANANDAPURAM (M)
VISAKHAPATNAM-531173
B.Ed.
For SPOT/MANAGEMENT SEATS
Apply on or before 10-04-2023
Ph: 99123 42140, 99634 08228
Email: jjrcoe@yahoo.com

కారు ఢీకొని వృద్ధుడి మృతి


మృతి చెందిన తూము కృష్ణమ్మ

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలివీ.. కాపులుప్పాడ పరిధి సోమన్నపాలెం ఎస్సీ కాలనీకి చెందిన తూము కృష్ణమ్మ(73) బుధవారం రాత్రి రోడ్డు మీద వెళ్తుండగా.. నగరపాలెం వద్ద నారు ఎల్లాజీ అనే వ్యక్తి కారుపై వస్తూ అతన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ ఘటనలో కృష్ణమ్మ అక్కడే పడిపోగా.. స్థానికులు వెంటనే రుషికొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై భీమిలి సీఐ లక్ష్మణమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని భీమిలి ఆస్పత్రికి తరలించారు.

దయాల్‌బాగ్ ఇన్‌స్టిట్యూట్‌లో వస్తు ప్రదర్శన


దయాల్‌బాగ్ ఇన్‌స్టిట్యూట్‌లో వస్తువులు కొనుగోలు చేస్తున్న నగరవాసులు

ఆరిలోవ: విశాలాక్షినగర్‌లో దయాల్‌బాగ్ ఇన్‌స్టిట్యూట్‌లో గురువారం వస్తు ప్రదర్శన, విక్రయాలు నిర్వహించారు. నగరంలో సెయింట్ జోసఫ్ కాలేజీ ఫర్ ఉమెన్‌లో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌లో భాగంగా దయాల్‌బాగ్ ఇన్‌స్టిట్యూట్‌లో మూడు నెలల పాటు బ్లాక్, స్క్రీన్ ప్రింటింగ్‌లలో శిక్షణ పొందారు. ఈ శిక్షణ గురువారం ముగిసింది. ఈ మేరకు విద్యార్థులు ఇక్కడ శిక్షణ కాలంలో తయారు చేసిన వస్తువులను ప్రదర్శించి, విక్రయాలు చేపట్టారు. ఈ ప్రదర్శనను దయాల్‌బాగ్ రాధాస్వామి సత్సంగ్ ఆంధ్రా ప్రెసిడెంట్ ప్రొఫెసర్ వి.వి.జి.శాస్త్రి ప్రారంభించారు. ఇక్కడ సుమారు రూ.20వేలు విలువైన వస్తువులను ప్రదర్శించగా.. రూ.18 వేలు విలువైన వస్తువులు విక్రయించినట్టు ఇన్‌స్టిట్యూట్ ఇన్‌చార్జి దక్షిణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోసఫ్ కాలేజీ అధ్యాపకులు, దయాల్‌బాగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
We, Mr ABHISHEK KUMAR AND Mrs NEHA MISHRA, Resident of E-7/2, Dolphin Hills Visakhapatnam-530005. have changed the name of our daughter from NAVEYA KUMAR D/o ABHISHEK KUMAR AND NEHA KUMAR (Old Name) to NAVEYA SRIVASTAVA D/o ABHISHEK KUMAR AND NEHA MISHRA (New Name). hence after all documents will continue with new Name NAVEYA SRIVASTAVA D/o ABHISHEK KUMAR AND NEHA MISHRA for all purpose.

CHANGE OF NAME
I, KIRAN SWARUP BOPPUDI S/o Rama Mohan Rao Boppudi, resident of D.No. G-28, Lansum Greens, Madhavadhara, Near Madhava Swamy Temple, Industrial Estate, Visakhapatnam -530007, AP. I changed my name from BOPPUDI KIRAN SWAROOP (Old Name) to KIRAN SWARUP BOPPUDI (New Name). Hence after all my documents and correspondence will continue with my new name KIRAN SWARUP BOPPUDI. Affidavit No. 6226, Dt. 29-03-2023.

CHANGE OF NAME
We, Mr ABHISHEK KUMAR AND Mrs NEHA MISHRA, Resident of E-7/2, Dolphin Hills Visakhapatnam-530005. have changed the name of our daughter from NAITRI D/o ABHISHEK KUMAR AND NEHA KUMAR (Old Name) to NAITRI SRIVASTAVA D/o ABHISHEK KUMAR AND NEHA MISHRA (New Name). hence after all documents will continue with new Name NAITRI SRIVASTAVA D/o ABHISHEK KUMAR AND NEHA MISHRA For all Purposes.

Education
- CRASH COURSE for EAMCET, NEET and MAINS by top Class in Lecturers. Contact : 96664 66000 [V-10383]

Real Estate
FLAT FOR SALE
- Flat For Sale at Vizag Health City 2 BHK, East Facing, Lift, Car Parking, Loan Available. Cost-45 Lac., 960 Sft, Pragathi Nagar. Ph : 99669 11795, 75692 45505 [V- 775192]

Services
GOLD LOANS
- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4241]

Wanted
- A Corporate Company Urgently Reqd. : Branch Managers : 2 M/F, Corporate Managers : 3 M/F. Age : 30+ Exp. 2 + Years. Income : 1 to 2 Lakhs. Cont : 98853 14564, 79897 04188 [V-775193]
- Receptionist & Computer Operator (F), Lab technicians (MLT), Sampath Medi care, Coromandal Bus Stop, Sriharipuram. Ph : 72879 67999 [V-778246]
- Telecallers (Female) Exp : in Loans, PL, HL, BL, Required : Freelancers and Agents. Ph : 73968 87879 [V-775234]
- ఆనందపురంలో కొత్తగా ప్రారంభించబడుతున్న ఫార్మసీలో పనిచేయుటకు ఫార్మసిస్ట్ - 2 No's కావలెను. Minimum 5 Years Experience. ఫోన్ : 99124 11123 [V- 776913]
- తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సంస్థకు చీఫ్ మేనేజర్లు కావలెను. మార్కెటింగ్ అనుభవం కలవారికి అత్యధిక ప్రాధాన్యత. సంప్ర॥ 77029 99763. [V-2625]
- ప్రముఖ Resortsలో పని చేయుటకు Male & Female సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ప్రదేశం: రుషికొండ, సీతమ్మధార, Pedagantada సంప్ర: 63043 92656 [B-14]
- మ్యాన్ పవర్ & సెక్యూరిటీ ఫీల్డ్‌లో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. Contact : Mega Group Man Power & Security. Cell : 70326 10569, 70931 25169. [NA-5483]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీతం: 16k - 18k ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640258899 [HA-1164]
- గుంటూరు నందు టిఫిన్ షాపులో అనుభవం గల కట్టింగ్ డ్రెస్సింగ్ వచ్చిన వారు అర్జంట్‌గా కావలెను. జీతం: 15,000/-రూమ్+భోజనం ఫ్రీ. సంప్ర॥ 9553715528, 8142311488 [G-795443]
- ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీకి అనుభవంగల మార్కెటింగ్ & ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ అర్జంటుగా కావలెను. జీ: 25,000/- + TA 3,000/-. (టార్గెట్ బేస్డ్) బైక్ మస్ట్. ✆ 9703333619. [B-752816]

www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమిలి
9912220753
Office mail : sakshiadvtvsp@gmail.com